**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథల పోటీలో ఎంపికైన కథ**

# ఈ జన్మకిది చాలు!

**-కొప్పల పద్మావతి**

"నానమ్మా!" సంబరంగా అంటూ వంట గదిలో కూర్చుని కాయగూరలు తరుగుతున్న అనసూయమ్మ మెడను వెనుకమాటుగా వచ్చి తన రెండు చేతులతో చుట్టేసాడు ఆమె మనమడు అయిదేళ్ల వంశీ. త్రుళ్లిపడి కూరలు తరగడం ఆపుచేసి పెనవేసిన వాడి చేతుల్ని తన చేతులతో విడదీసి తనకెదురుగా వాడ్ని నిలబెట్టుకుని "నేను నీతో మాట్లాడను పో. పోయిన ఆదివారం రాలేదేం?" కాస్త కోపం, నిష్టూరం కలగలిపి నిలదీసింది.

అనసూయ మాటలకు గదిలో ఓ మూలకెళ్లిపోయి తప్పచేసిన వాడిలా నిల్చున్నాడు. వాడి కనుకొలకుల్లో నీళ్లు.

ఆట పట్టింపుగా తనన్న మాటలకు ఆ చిన్న హృదయం ఇంతగా స్పందిస్తుందని ఊహించని అనసూయ కళ్లల్లో నీరూరింది. పైట చెంగుతో కళ్లొత్తుకుని గభాలున మనవడిని దగ్గరకు తీసుకుని-

"నా బంగారుతండ్రి! అనవసరంగా నిన్ను ఏడిపించాను కదరా" అంటూ తల నిమిరి గుండెలకు అదుముకుంది.

ఆమెను నెట్టేస్తూ "నాతో మాట్లాడనన్నావుకదా! నేనూ నీతో మాట్లాడను. నాన్నమ్మ ఇంట్లో దిగబెట్టు డాడీ అంటే ఏదో పనుంది ఈవారం కుదరదు అన్నారు డాడీ. నేనొక్కడ్ని ఎలా వచ్చేది" అలిగినట్లు బుంగమూతి పెట్టి వివరణ ఇచ్చాడు తన తప్పేం లేదన్నట్లుగా.

"సరే కన్నా నాదే తప్పు. ఇంకెప్పుడూ అలా మాట్లాడను" సంజాయిషీగా అంటూ "ఇంతకీ నువ్వెలా వచ్చావ్?"

"డాడీ దిగబెట్టి వెళ్లిపోయారు. రెండుసార్లు హారన్ మోగించారు. మీరెవరూ బయటకురాలేదు. నన్ను దింపేసి వెళ్లిపోయారు" చెప్పాడు నానమ్మతో.

"అయ్యో! మీ నాన్న వచ్చాడా? నేను చూడనే లేదే" నొచ్చుకుంది. వీధిగుమ్మం వరకు వచ్చిన కొడుకు ఇంట్లోకి రాలేదన్న బాధ ఓవైపు, కొడుకును చూసుకోలేకపోయానన్న ఓవైపు ఆమె మాటల్లో.

"ఇంతకీ తాతగారేరీ నానమ్మా?" అడిగాడు.

"తాతగారూ బజారుకెళ్లారు" తిరిగి వంట ప్రయత్నంలో పడుతూ చెప్పింది.

"ఓహో అలాగా! నానమ్మా నాకు ఆకలి వేస్తోంది. దోసెలుకావాలి. ప్రొద్దున గ్లాసెడు పాలు తాగానంతే" అన్నాడు దీనంగా.

"అయ్యో! మాటల్లోపడి బిడ్డ ఆకలే పట్టించుకోలేదు' తనలో తనే గొణుక్కుంటూ "ఇదిగో అయిదు నిముషాల్లో రెడీ చేస్తాను. నువ్వలా కూర్చో" అని ఫ్రిజ్‌లోంచి దోసెల పిండి తీసి గబగబా ఓ రెండుదోసెలు వేసి వాడికిష్టమైన కొబ్బరి చట్నీ చేసి ఆప్యాయంగా తినిపించింది.

ఇంతలో బజారు నుండి ప్రసాదరావు రావడంతో "తాతయ్యా!" అంటూ ఎదురెళ్లి ఆయన చేతుల్లోనుండి సంచీ తీసుకోవడానికి ప్రయత్నించసాగాడు.

"నువ్వు మోయలేవు నాన్నా" అని మనవడ్ని వారిస్తున్నా వినకుండా సరకుల సంచీని తాతగార్ని తనే మోస్తున్నట్లుగా వంటగదిలోకి లాక్కొచ్చాడు. బరువైన సంచీని మనవడి చేతికివ్వక, వాడి ప్రయత్నాన్ని వారించనూ లేకపోతున్న భర్త అవస్థ చూసి నవ్వుకుంది.

ఆ దృశ్యం అపురూపంగా తోచింది అనసూయకు.

పెద్ద పని చేసి సాధించినట్లుగా రెండు చేతులు నడుంమీద పెట్టుకుని దర్జాగా నిలబడ్డ మనవడ్ని చూసి-

"అవునూ రాజావారు గతవారం దయచేయలేదేమిటి?" వాటర్ బాటిల్‌లోని నీళ్లు గ్లాసులోకి వంపుకుంటూ అన్నాడు.

"ఆ సంగతంతా నానమ్మకు చెప్పాను. మీతో మాట్లాడవలసిన విషయాలు చాలా వున్నాయి. రండి తాతయ్యా" అంటూ ప్రసాదరావు చేయి పట్టుకుని హాల్లోకి లాక్కెళ్లాడు.

ప్రసాదరావు, అనసూయల ఏకైక సంతానం శ్రీధర్. ఓ ప్రయివేటు కంపెనీలో ప్రసాదరావు సూపర్‌వైజర్‌గా ఉద్యోగం చేసి ఈమధ్యనే పదవీ విరమణ చేసాడు.

కొడుకుని ఇంజనీరింగ్ చదివించి ఉద్యోగం వచ్చిన తరువాత తను ఇష్టపడిన సుధతో వివాహం జరిపించాడు. కన్నబిడ్డ ఆనందంలోనే తమ సంతోషం ఉందనుకునే తల్లిదండ్రులు అనసూయ, ప్రసాదరావులు.

కోడలు ఇంట్లో అడుగుపెట్టినప్పటి నుండీ ఇంటి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 'మీది మాది' అన్న బేధభావం అన్ని అనర్థాలకు మూలం.

దురదృష్టవశాత్తు సుధది అలాంటి స్వభావమే. మనిషి గుణం తెలిసేది వారు బాధ్యతలు నిర్వహించే పద్ధతినిబట్టే.

సుధలోని బాధ్యతారాహిత్యం అనసూయకు ఎంతగానో బాధ కలిగించేది. అత్తాకోడళ్లమధ్య జరిగే చిన్న చిన్న విషయాన్ని పట్టించుకుని రాద్ధాంతం సృష్టించడం అనసూయకు ఎంతమాత్రం ఇష్టముండేదికాదు.

పైగా కొడుక్కి ఈ విషయం తెలిస్తే ఎక్కడ అటు భార్యకు, ఇటు తల్లికి చెప్పలేక సతమతమౌతాడోనని మౌనం వహించి బాధని తనలోనే దాచుకునేది.

మనం సంతోషంగా ఉండాలంటే ఇష్టమైన పనులే చేయనక్కర్లేదు. చేస్తున్న పనిని ఇష్టపడితే చాలు.

★★★

ఇదిలా ఉండగా కోడలు నెల తప్పింది.


మనవడు పుట్టినరోజున అనసూయ, ప్రసాదరావుల ఆనందానికి అవధులు లేవు.

పిల్లాడికి నలుగుపెట్టి స్నానం చేయించడం, పక్కలు మార్చడం, పాలు పట్టడంలాంటి పనులన్నీ భార్యాభర్తలిద్దరూ అపురూపంగా, ఆనందంగా చేసేవారు. మనవడు వంశీకి అమ్మకన్నా నానమ్మ దగ్గరే చనువు ఎక్కువ.

వాడిని మూడో ఏట స్కూల్లో వేస్తే స్కూల్‌కి దిగబెట్టడం, తిరిగి తీసుకురావడం ప్రసాదరావే చేస్తూ ఉండేవాడు.

ఇంకా కాయగూరలు, ఇంట్లోకి సరుకులు తీసుకురావడం, కరెంటు బిల్లు, ఫోను బిల్లు, ఇంటి పన్నులు చెల్లించడం మొదలైన బయట పనులన్నీ ప్రసాదరావే చూసుకునేవాడు. ఇక వంటపని, ఇంటి పనితోపాటు మనవడి పనులు కూడా చేసేది అనసూయ.

చొరవ తీసుకుని పని చేసే తత్వం లేని కోడలికి



పని చెప్పడం ఇష్టముండేదికాదు అనసూయకు.

'ఒకరిని కష్టపెట్టి మనం సుఖపడేకన్నా మనం కష్టపడి ఎదుటి మనిషిని సుఖ పెట్టాలనే' తత్వంగల మనిషి అనసూయ. అభిప్రాయాన్ని మార్చుకోలేని వ్యక్తి ఎప్పటికీ తన పొరపాట్లని సరిదిద్దుకోడు' కోడలి ప్రవర్తనకు అలవాటు పడిపోయింది అనసూయ.

పిల్లవాడి స్కూలుకు దూరమయిందన్న నెపంతో తాను వేరే ఇంటికి షిఫ్ట్ అవుతున్నామని శ్రీధర్ సడెన్‌గా చెప్పినప్పుడు గుండె ఆగినంత పనయింది అనసూయకు. తమను విడిచి వెళ్లవద్దని ఎంతగానో బ్రతిమాలింది. కానీ ఫలితం శూన్యం.

"వారు కోరుకున్న జీవితం వారు పొందడంలో మనం ఎటువంటి ఆటం కాలు, అవరోధాలు సృష్టించకూడదు'' భార్యను వారించాడు ప్రసాదరావు.

'ఎదుటివారు మనలను అర్థం చేసుకోలేదని బాధపడేకన్నా మనమే వారిని అర్థం చేసుకుని మనగల్గడం మంచిలక్షణం. జీవితంలోని ఆటుపోట్లని ఎదు

## ఇంగ్లీషు కాని ఇంగ్లీషు

ఇంతవరకూ బ్రిటన్‌లో అంతా రాణీగారి ఇంగ్లీష్‌నే మాట్లాడాలని ఆంక్ష లుండేవి. ఇప్పుడు ప్రపంచీకరణ నేపధ్యంలో అనేక దేశాలవాళ్లు బ్రిటన్‌కి వలస రావడంతో మాతృభాషా ప్రభావితమైన ఉచ్ఛారణకి సర్దుకుపోవడమే కాకుండా వాళ్లు తెచ్చే కొత్త పదాల్ని కూడా కేంబ్రిడ్జి యూనివర్సిటీవారు అంగీకరిస్తున్నారు. ఉదాహరణకి రాణీగారి ఇంగ్లీషులో బజ్జార్, ఈవ్‌టీజింగ్, ఆలూ లాంటి పదాలులేవు. కానీ బ్రిటన్‌లోని ఇండియన్లు వాటిని విరి విగా వాడుతున్నారు. ఇప్పుడు వాళ్ల ఇంగ్లీషుని 'హింగ్లిష్' అంటున్నారు. అలాగే చైనీస్‌వారిది 'చింగ్లిష్' అని, పోలిష్ వాళ్లది 'పోంగ్లిష్' అని, స్పెయిన్ వాళ్లది 'స్పెంగ్లిష్' అని పిలుస్తున్నారట. ఆఖరికి సింగపూర్ దేశస్థులు వాడే నిఘంటువుని 'కాక్స్‌ఫర్డ్ సింగ్లిష్ డిక్షనరీ' అని పిలుస్తున్నారుట.

## నీరుకన్నా బీరు మేలు

క్రోషియాకు చెందిన 70 సంవత్సరాల నికోలా ఒపాసిన్ 37 ఏళ్లల్లో ఒక్క నీటి చుక్క అయినా తాగలేదుట. నీళ్లు తాగితే తనకి దాహం తీరకపో వడం మూలంగానే బీరు తాగుతూ బ్రతుకుతున్నాడట!

## మళ్లీ చదువు

ఆమధ్య రాంచీలో ఎమ్మెల్యే అయిన 40 యేళ్ళ శుఖరామ్ ఒరాన్ తన 15ఏళ్ళ కొడుకుతో పాటు మెట్రిక్ పరీక్ష రాశాడట. 1984లో తొమ్మిదవత రగతి దాకా చదివి మానేసిన ఆయన చదువు వల్ల సంఘంలో ఎంత గౌరవం పెరుగుతుందో ఇప్పుడే గ్రహించానన్నాడు. స్కూళ్లల్లో మెట్రిక్ టాపర్స్ తన చేతుల మీద ఏటా బహుమతులు అందుకుంటుంటే తను నిజంగా సిగ్గు పడేవాడట. తానెందుకు అలా విద్యార్హత సంపాదించకూడదు అని అనుకున్నాడట. ఎమ్మెల్యే అయ్యాక విద్యార్హత ఉపయోగం కూడా గుర్తించానని, బాగా కృషి చేసి పరీక్షకి కూర్చున్నానన్నాడు. అంతేకాదు తన కర్థంకాని పాఠాల్ని తన కొడుకుని అడిగి తెలుసుకుంటున్నానని చెప్పాడు. విద్యార్జనకి వయస్సుతో నిమిత్తం లేదని ఎవరైనా ఎప్పుడైనా చదువుకోవ చ్చుని అన్నాడు.

-విమల

ర్కొని పిల్లల అభివృద్ధి కోసం ముందు చూపుతో పెద్దలు తీసుకునే కొన్ని నిర్ణ యాలు పిల్లల స్వేచ్ఛకు ఆటంకాలుగానూ, అభివృద్ధి నిరోధకాలుగానూ కనిపి స్తాయి. పెద్దల ముందు చూపు వారికి చాదస్తంగానూ, వారి భావాలు బూజు పట్టినవిగానూ అనిపిస్తాయి. తరాల మధ్య అంతరాల ప్రభావమిది.'

***

కొడుకు ఇంట్లోంచి వెళ్లిపోయిన తరువాత ఇల్లంతా బోసిపోయినట్టయింది. మనవడి చిలిపి చేష్టలు, అల్లరి మాటలు పదేపదే గుర్తుకొచ్చి గుండె బరువెక్క సాగింది అనసూయకు. ఈ వయసులో తమని కొడుకు వదిలి వెళ్లాడన్న బాధ కన్నా మనమడు దూరమయ్యాడన్న బాధ ఆమెను మానసికంగా కృంగదీ సింది.

కొడుకు ఫోన్ చేసి మాట్లాడినా ఆప్యాయతానుబంధాలులేని మొక్కుబడి పరామర్శలే వచ్చేవి ఆ మాటల్లో. వారానికోసారి వెళ్లి మనవడితో గడిపి వచ్చే వారు.

ఒక్కోసారి వీళ్లు వెళ్లినప్పటికీ ఇంటికి వేసిన తాళం కప్ప వెక్కిరించేది. తాము వస్తామని తెలిసినా వాళ్లు ఎక్కడికో వెళ్లిపోయేవారు. 'మాటలకన్నా చేతలే ఆయా వ్యక్తుల అభిప్రాయాల్ని, మనోభావాల్ని వెల్లడి చేస్తాయి'. తాము అలా రావడం ఇష్టంలేదని గ్రహించిన అనసూయ కొడుకు ఇంటికి వెళ్లడం మానేసి మనవడ్ని తమ దగ్గర వదిలి వెళ్లమని కొడుకును అడిగింది.

ఏమనుకున్నాడోగానీ శ్రీధర్, వంశీని అమ్మానాన్నల దగ్గర వదిలి వెళ్లే వాడు.

ఆ రోజు కూడా అలాగే కొడుకును ఇంట్లో దింపేసి శ్రీధర్ ఇంట్లోకి రాకుండా వెళ్లిపోవడం అనసూయకు బాధ కలిగించింది. ఆ విషయం భర్తతో ప్రస్తావనకు తీసుకువచ్చింది.

"ఏదో పని వుంటుందిలే. అందుకే రాలేకపోయి ఉంటాడు'' పేపర్లోంచి తల తిప్పకుండానే భార్యకు సమాధానమిచ్చాడు.

భర్తనుంచి తాను ఆశించిన స్పందన రాకపోవడంతో చేతిలోని పేపరు తీసి పక్కన పెడుతూ-

"అసలు వాళ్లకి మనమేం కీడు చేసామని మనల్ని వదిలి వెళ్లిపోయారం టారూ? ఏం చేసినా వాళ్ల మేలు కోరే చేస్తాంకదా'' రెట్టించింది.

కళ్లజోడు తీసి పక్కన పెడుతూ "అసలు అబ్బాయి వెళ్లిపోయాడన్న బాధ పక్కనపెడితే మనం ఓ విధంగా చాలా అదృష్టవంతులం'' అన్నాడు ఏదో చెప్పడానికి సిద్ధపడుతూ.

భర్త మాటల్లోని అంతరార్థం అర్థంకాక తెల్లమొహమేసింది అనసూయ.

"సంపాదనే ధ్యేయంగా మనబ్బాయి ఏ విదేశాలకో వెళ్లాడనుకో... వారా నికి ఒకసారి వాడ్ని కళ్లారా చూసే అవకాశమేలేదు. మనం చూడాలనుకున్న ప్పుడు అబ్బాయి ఇంటికి వెళ్లవచ్చు. ఆదివారాల్లో మనవడిని ఎలాగూ మనతో పాటే ఉండనిస్తున్నాడుకదా. అది చాలదూ! ఇంకో ముఖ్యమైన విషయం మన ఆరోగ్యం చక్కగా ఉంది. మనకు ఎలాంటి సమస్యలులేవు. నాకు పెన్షన్ వస్తుంది. కోడలిచ్చే కాఫీకోసం, కొడుకు ఇచ్చే డబ్బుకోసం మనం ఆశపడన క్కర్లేదు. మనం ఎవరిమీదా ఆధారపడలేదు. ఇంకా ఎందుకు ఇంకా బాధప డడం' అన్నాడు ప్రసాదరావు.

"సర్దుకుపొమ్మని ఎంత చక్కగా చెప్పారండీ'' అంది వెటకారంగా అన సూయ.

"సర్దుకుపొమ్మనడంకాదు, మనల్ని మనం సంస్కరించుకోవాలి అంటు న్నాను. ప్రతి విషయంపైన పాజిటివ్ థింకింగ్ ఉండాలి అంటున్నాను'' అన్నాడు.

"కన్నబిడ్డల ప్రేమను ఆశించడం తప్పంటారా? ఈ వయసులో తల్లిదం

ద్రులను చూడవలసిన బాధ్యత వాడికి లేదా?'' నిలదీసింది భర్తను.

"లేదనికాదు, పిల్లల్ని కనీ పెంచి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేటట్లు చేసే వరకే పెద్దల బాధ్యత. ఆ తరువాత వాళ్లు తల్లిదండ్రులను చూడడం, చూడక పోవడం అన్నది వాళ్ల వాళ్ల మనస్తత్వాలమీద, వాళ్లున్న పరిస్థితులమీద ఆధా రపడి వుంటుంది. కొడుకు చూడాలి, కోడలు చెప్పినట్లు వినాలి అనుకోవడం ఎంతమాత్రం సరైనదికాదు'' అన్నాడు.

"మీరెప్పుడూ కొడుకును, కోడల్ని సమర్ధిస్తారు'' అంది చిన్నబుచ్చు కుంటూ.

"అక్కడే నువ్వు పొరపడుతున్నావు. పిల్లలమీద ప్రేమని పెంచుకోవడం తప్పుకాదు. కానీ వాళ్ల ప్రేమ నీకొక్కదానికే సొంతం అనుకోవడం స్వార్ధం. వాడికి పెళ్లయింది. భార్యాబిడ్డ ఉన్నారు. వాళ్లకి తన ప్రేమ కావాలి. ఎప్పుడూ తల్లిదండ్రులను అంటిపెట్టుకుని ఉండాలనుకోడం అవివేకం. ఏమాత్రం జ్ఞానం లేని పశువులు, పక్షులు తమ పిల్లలు రెక్కలొచ్చి ఎగురుతున్నాయని, తమ కాళ్లమీద తాము నిలబడుతున్నాయని పిల్లల్ని చూసి ఆనందిస్తాయి. కానీ తమని వదిలి వెళ్తున్నాయని విచారించవు'' భార్యకు అర్ధవంతంగా వివరిం చాడు.

"అయితే నేను స్వార్ధపరురాలినంటారా?'' కళ్లల్లో నీళ్లు తిరుగుతుండగా అడిగింది అనసూయ

"అలాగని నేను అనడంలేదు. మన జీవితాన్ని మన చేతుల్లో ఉంచుకుని ఇంకొకరు మనల్ని చూడలేదనుకోవడం సబబుకాదు. నీ ప్రేమని నీ చుట్టూ ఉన్న ఎంతోమందికి పంచు. నిస్వార్ధంగా సేవ చేయి. ఇంక ఆలోచించడం మానేసి నిద్రపో. రేపు ఉదయం మనం ఒక చోటుకి వెళ్లబోతున్నాం'' అన్నాడు.

భర్త మాటల్లోని సత్యాన్ని అర్ధం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ మరుసటి రోజు తాము ఎక్కడికి వెళ్లబోతున్నామోనన్న ఉత్సుకతతో అనసూయకు ఆ రాత్రి నిద్ర కరువైంది.

***

వారు ఇరువురూ ఇప్పుడు ఓ పేరుమోసిన స్వచ్ఛంద సేవా సంస్థలో సభ్యులు.

ఉదయం అయిదుగంటలకు వారి దినచర్య ప్రారంభమవుతుంది. ఓ అర గంటసేపు యోగ ధ్యానం, తరువాత సంస్థ నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనడం.

అందులో భాగంగా అనసూయ స్లమ్ ఏరియాలోని చిన్నపిల్లలకి ఉచి తంగా చదువు చెప్తుంది.

మధ్యాహ్న సమయంలో తనకొచ్చిన కుట్లు, అల్లికలు మొదలైనవి పేద మహిళలకు నేర్పించి వారికి జీవనోపాధి కల్పించడంలో సహాయ సహకా రాలు అందిస్తోంది.

ఇక ప్రసాదరావు మురికివాడలోని పారిశుధ్యపు పనులు, అక్కడ నివసించే వారి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్ర మాల్లో తన విధి నిర్వర్తిస్తున్నాడు. ఇంకా వ్యసనాల పాలైన కొందరికి తన మాటల ద్వారా సన్మార్గంలో పయనించేటట్లు చేసే బాధ్యత కూడా సంస్థ ప్రసా దరావుకు అప్పగించింది.

క్షణం తీరిక లేకుండా బిజీ అయిపోయారు అనసూయ, ప్రసాదరావులు. ఇప్పుడు వారి ఏకైక లక్ష్యం నిస్వార్ధ సేవాపథంలో పయనించడం.

మాటలతోనూ, చేతలతోనూ సంస్థ ప్రయోజనం ప్రతిబింబించేలా పని చేసే వారు దంపతులిద్దరునూ. వారి చేతల్లో, మాటల్లో విశాల హృదయం ప్రతి బింబించేది.

'ఒక్కొక్కరు పని చేయడంకన్నా కలసి పని చేయడం, అందరి సౌఖ్యం కోసం అందరూ పని చేయడం ఉత్తమమైన పద్ధతి.'

వారి మనసుల్లో ఇదివరకటి భావాలు కానరావు. ఇప్పుడు ఇద్దరిదీ ఒకటే భావం.


"భగవంతుడా! నీవు ప్రసాదించిన ఈ దేహం పదిమందికీ ఉపయోగప డేలా చేయి తండ్రీ! మేము నీ చేతిలోని పనిముట్లం. మమ్ములను ఏ విధంగా ఉపయోగించుకుంటావో అంతా నీ ఇష్టం. అశాశ్వతమైన ఈ దేహం పదిమం దికీ ఉపయోగపడితే అంతకుమించిన తృప్తి, ఆనందం వేరే ఏదీలేదు. ఈ జన్మ కిది చాలు'' అన్న భావన అనసూయ, ప్రసాదరావుల హృదయాంతరా ళాల్లో...''

'మనిషి వృద్ధునిగా మారడం సహజంకానీ, మంచివారిగా మారడం అరుదు. హృదయాల్లో స్వార్ధం లేనంతవరకూ మనసుకు వృద్ధాప్యం రాదు'

★

## పిల్లుల ప్రాముఖ్యత

డార్జిలింగ్ సమీప అరణ్యాలలో డాంగ్మా జాతి వారు పిల్లిని దేవతగా పూజిస్తారు. వీరి వివాహ ఆచారాలు విచిత్రంగా ఉంటాయి. పెళ్లికి ముందు వరుడు తెచ్చి ఆడపిల్లికి, వధువు తెచ్చి గండుపిల్లికి పెళ్లి చేసి వాటికి విడా కులు ఇప్పించిన తర్వాత అసలు వధూవరులకు పెళ్లి చేస్తారు. మొదట



పిల్లులకు పాయస నైవేద్యం అయిన తర్వాతే పెళ్లి పెద్దలకు, ఇతరులకు పాయసం పంచుతారు.

## అండర్‌వాటర్‌బాక్స్

ఆస్ట్రేలియాలో లాయిడ్ గాడ్సన్ అనే సముద్ర జీవశాస్త్రజ్ఞుడు ఒక సరస్సు అడుగున ఒక పెట్టెలో 13రోజుల పాటు నివశించాడు. కేవలం సౌర శక్తితో విద్యుచ్ఛక్తిని తయారుచేసుకుంటూ దానితో తన లాప్‌టాప్‌ని ఆప రేట్ చేసుకుంటూ నీళ్లల్లో ఎలా జీవించాలో పరీక్షలు జరిపాడట. తన వల్ల ఉత్పత్తి అయిన బొగ్గుపులుసు వాయువుని పీల్చుకుంటూ ప్రాణవాయు వుని విడుదల చేయగల మొక్కలతోటి గార్డెన్‌ని ఆపెట్టెలో అమర్చుకున్నా డట. నేల మీదికి వచ్చాక చల్లనిగాలి, ఎండ పొడ తగిలాక రెండు జీవనాలకీ చాలా తేడా ఉందని అన్నాడు.

-తటవర్తి